
Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.10.111
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:10(5), October: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd October 2023
Publication Date:30th October 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

# ప్రవరుడు - పెద్దన కథనశిల్పము

**రాఘవేంద్ర రావు ,**

**తెలుగు ఉపన్యాసకులు,**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కూకట్ పల్లి**

శ్రీకృష్ణదేవరాయలు సాహితీ సమరాంగణ సార్వభౌముడు. అతని ఆస్థాన అష్టదిగ్గజ కవులలో అగ్రగణ్యుడు అల్లసాని పెద్దన. అల్లసానిపెద్దన సృజన మనుచరిత్రము. మార్కండేయ పురాణములోని స్వారోచిష మనుసంభవ మను కథను పెద్దన మనుచరిత్ర ప్రబంధముగా తీర్చి దిద్దాడు. తెలుగు పంచమహాకావ్యాలలో నొకటిగా ఇది ప్రసిద్ధి. శ్రీకృష్ణదేవరాయల కోరిక మేరకు ఈ కృతి ఆవిర్భవించింది. దీని యందలి ప్రథమాశ్వాసమున గల కథన శిల్పమును పరిశీలించడమే వ్యాసోద్దేశం.

**మౌలిక పదాలు:** అష్టదిగ్గజాలు, మనుచరిత్ర, కథనశిల్పము, ప్రబంధము, ద్వీపవతీ, పంచమహా కావ్యాలు మొదలగునవి.


కథాప్రారంభంలో స్వారోచిషమనుసంభవంబను మహాప్రబంధమని పేర్కొంటారు పెద్దన. కానీ కృతి పేరు మనుచరిత్రము గా నిర్ధారించాడు. మనువు జననాన్ని మనుచరిత్రగా పేర్కొనడంలో జన్మించిన శిశువులోనే మనువుగా అవతరించడానికి తగిన గుణాలన్నీ పోతపోసి ఉన్నాయని చెప్పిఉంటాడు. ఈ దృష్టితో చూస్తే కావ్య నామ నిర్ధారణ లోనే భావికథకు సంబంధించిన విశేషాలన్నీ కనబడతాయి. ఈ విధంగా సూచ్యంగా కథాసంవిధానాన్ని అల్లడం పెద్దన కథన శిల్పం. తదనుగుణంగా ప్రథమాశ్వాసము లోని కథనశిల్పమును పరిశీలిద్దాం.

**అవతారికలో**

కృత్యారంభ పద్యాలలోనే పెద్దన ప్రదర్శించిన కథనా నైపుణ్యం గొప్పది. మాయా ప్రవరుడిని , ప్రవరుడిగా వరూధిని భ్రమించడం కథలో ప్రధానాంశం.

ఈ ప్రధానాంశమైన భ్రమ ఇష్ట దేవతాస్తుతిలో కనబడుతుంది.

**శ్రీ వక్షోజ కురంగనాభ మెదపైఁ జెన్నొన్ద విశ్వంభరా**
**దేవిన్ దత్కమలా సమీపమునఁ బ్రీతిన్ నిల్పినాడో యనం**
**గా వందారు సనందనాది నిజభక్త శ్రేణికిన్ దోచు రా**
**జీవాక్షుడు .......**


Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.10.111
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:10(5), October: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd October 2023
Publication Date:30th October 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

ఈ పద్యంలో సూచితమైన ,విష్ణువు వక్షస్థలమునంటిన లక్ష్మీదేవి స్తన కస్తూరిని సనకాదులు భూదేవిగా భ్రమించారు.

**ఉల్లమునందు నక్కటికమూనుట మీ కులమందు గంటిమంచల్లన మేలమాడు నచలమాత్మజ . . . . .**

యను పద్యమున తనతో పోరాడిన యర్జునునికి పాశుపతమునిచ్చిన పరమశివుని ఉద్దేశించి చెబుతూ పార్వతి యతని కరుణను గుర్తించి మేలమాడినది. ఇది ప్రవరుడు తనను ఇబ్బంది పెట్టినప్పటికీ వరూధినికి శుభమగుగాక యని పలుకు సన్నివేశానికి సూచితంగా ఉంది.

**అంకముఁ జేరి శైల తనయా స్తన దుగ్ధము లాను వేళ బా**
**ల్యాంక ని చేష్ట తొండమున నవ్వలి చన్ కబళింప బోయి యా**
**వంక గుచంబు గాన కహివల్లభ హారముఁ గాంచి వే మృణా**
**ళాంకుర శంక నంటె .... . . . .**

ఇందులో శివపార్వతులు అర్ధనారీ మూర్తులుగా నున్నప్పుడు తల్లిపాలు తాగుతున్న గజాస్యుడు శివుని మెడనున్న పామును తామర తూడుగా భ్రమించాడు.

**కథాప్రారంభంలో**

**వరణా ద్వీపవతీ తటాంచలమునన్ వప్రస్థలీ చుంబితాం**
**బరమై సౌధ సుధా ప్రభా ధవళిత ప్రాలేయరుగ్మండ లీ**
**హరిణం బై యరుణాస్పదంబనగ నార్యావర్త దేశంబునన్**
**బుర మొప్పున్ మహి కంఠ హార తరళ స్ఫూర్తిన్ విడంబించుచున్.**

ద్వీపపతి అంటే నది. వరుణా నది ఒడ్డున అరుణాస్పద పురం. ఆ నగరం సౌధాగ్రభాగాలతో ఆకాశాన్ని చుంబిస్తోంది.. అంతేకాదు రాత్రిపూట ఆ సౌధాల తెల్లనికాంతు లు చంద్రబింబంలో ఉన్ననల్లని మచ్చనుకూడా తెలుపు చేసేస్తున్నాయి.

చంద్రమండలంలో ఉండే హరిణాన్ని( నల్లని మచ్చను ) ఈ పట్టణం తన సౌధాల సుధా ప్రభలతో ధవళితం చేస్తోంది భూదేవికి ఒక కంఠహారం ఉంటే అందులో మణిలాగా అరుణాస్పర పురం ప్రకాశిస్తోంది.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:10(5), October: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd October 2023
Publication Date:30th October 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.10.111
www.ijmer.in

ఇది కథా ప్రారంభ పద్యం. ఇందులో భావి కథా సూచన ఉంది. ఆది ఎలాగంటే

వరూధిని కామవాంఛను ప్రవరుడు తిరస్కరించాడు. తన సచ్ఛీలాన్నీ,ఇంద్రియ నిగ్రహాన్నీ చాటుకొన్నాడు. ఇది కథ.

ఈ అంశాన్ని సూచిస్తోంది ఈ పద్యం.

వరూధిని అప్సరస. అప్సరసలు పైలోకాలలో ఉంటారు. వరూధిని చంద్రునివంటి నిర్మలమైన మనసుగలది. కానీ ఆమె లోనున్న ఇంద్రియ లోలత్వం ఒక కళంకం. కళంకాన్ని నలుపుతో సూచిస్తారు. చంద్రునిలో ఉన్న నల్లటి మచ్చ వరూధిని కామవాంఛకు ప్రతీక అవుతుంది. సద్గుణాలను తెల్లటి వస్తువులతో పోల్చడం కవిసమయం. అరుణాస్పదపౌరుడైన ప్రవరు డి సచ్ఛీలానికి ప్రతీక ఆకాశాన్ని అంటుతున్నట్టుగా నున్న తెల్లని భవన కాంతులు. ఆ సౌధసుధా ప్రభలు చంద్రునిలో మచ్చను పోగొడుతున్నాయా అంటే అదేంకాదు. దానిని కొంత మరుగు పరుస్తున్నాయంతే. అదేవిధంగా వరూధిని విషయంలో ... ఆమె గుణం మారదు. కానీ ఆమె ఒక ప్రేమను,మోహాన్ని కోల్పోయిన కావ్యనాయికగా పాఠకుల మనసులను కదిలిస్తుంది.

పుర వర్ణనలలో చతుర్వర్ణాలను ఉల్లేఖించడం సంప్రదాయం. అలాగే తదుపరి పద్యంలో చాతుర్వర్ణాలను , వారి ప్రతిభలను వివరిస్తూ నగరంలోని వెలయాండ్రను గురించికూడా చెప్పడం జరిగింది. వెలయాండ్ర ప్రస్తావన రాబోవు కథాగమనానికి అవశ్యం.

ఆ పట్టణంలో ప్రవరుడు ఉన్నాడు.

**ఆ పురి బాయకుండు మకరాంక శశాంక మనోజ్ఞమూర్తి.భా**
**షాపర శేషభోగి, వివిధాధ్వర నిర్మల ధర్మ కర్మ దీ**
**క్షాపరతంత్రు డంబురుహగర్భ కులాభరణం, బనారతా**
**ధ్యాపన తత్పరుండు, ప్రవరాఖ్యు డలేఖ్య తనూ విలాసుడై .**

ప్రవరుడు ఆ పట్టణంలోనే ఉంటున్నాడు. ఈ పద్యంద్వారా అతని రూపాన్ని గుణగణాలను వర్ణించినట్టు కనపడుతుంది. తరచి చూస్తే అతడు ముమ్ముందు ఎదుర్కొనే ఇబ్బందులకు అతని మనస్తత్వం ఎలా ఇమడబోవడం లేదో అవగతం అవుతుంది.

అతడు బ్రాహ్మణ కులానికే మణి వంటివాడు. అతడు ఆ నగరాన్ని విడిచి ఎక్కడికీ వెళ్ళేవాడు కాదు. అందుకే సిద్ధుడి పాదలేపనంతో హిమగిరులకు వెళ్లిన అతడు ఆ ప్రకృతి సౌందర్యానికి పరవశించి పాదలేపనం కరిగిన విషయాన్నే గుర్తించలేక పోయాడు. మకరాంక శశాంక మనోజ్ఞమూర్తి - మన్మథునివలె సుందర రూపం కలిగినవాడు. చంద్రునివలె ఆహ్లాదమూర్తి. అందుకే చూసేవారెవరైనా యిట్టే ఆకర్షింప బడతారు.. ప్రవరాఖ్యుడు అలేఖ్య తనూవిలాసుఁడుగూడ.

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.10.111
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:10(5), October: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd October 2023
Publication Date:30th October 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

వరూధిని మరులుగొనడానికి కారణం అతని ఈ రూపమే. వరూధిని ఎంతగా కోరుకున్నా చలించని దీక్షాపరతంత్రుడు. ఇన్ని సద్గుణాలుండబట్టే వరూధిని పైబడినా తొలగద్రోచి అగ్నిని ధ్యానించి తన నివాసానికి రాగలిగాడు. సమయానికి ఇంటికి రాగలిగాననే స్పృహ తప్ప వరూధిని గురించిన తలపు మనసులో క్షణమైనా లేదు. ఇంతటి బలమైన ఇంద్రియనిగ్రహం కలవాడు కాబట్టి వరూధిని మనసు మరింత బలహీనమైంది. ఆ బలహీనతే ఆమె మనసు మాయాప్రవరుడిని సైతం గుర్తించ నిరాకరించింది.

వాని చక్కదనము జారకామినులకు, పూచిన సంపెంగవలె భోగబాహ్యమైనది.

**యవ్వనమందు యజ్వయు ధనాఢ్యుడునై, కమనీయ కౌతుక**
**శ్రీవిధి గూకటుల్ గొలిచి చేసిన కూరిమి సోమిదమ్మ సా**
**ఖ్యావహయై భజింప, సుఖులై తలిదండ్రులు గూడి దేవియుస్**
**దేవరవోలె నుండి యిలు దీర్పగ గాపుర మొప్పు వానికిన్**

ఇందులో ప్రవరుడి గృహస్థ జీవితం కనబడుతుంది. చిన్నవయసులోనే ధర్మపత్నితో గూడి యజ్ఞం చేసాడు. అతడు సోమయాజి,ఆమె సోమిదమ్మ అయింది. తల్లిదండ్రులు పార్వతీపరమేశ్వరుల్లా ఉండగా తగినంత ధనాఢ్యుడై జీవిక కొనసాగిస్తున్నాడు. పెద్ద ఆశలేమీ లేవు. జీవితం సాఫీగా కొనసాగుతోంది. నిష్ఠగా జీవనం కొనసాగిస్తున్నాడు. కౌటుంబిక జీవనం కొనసాగిస్తూనే ఐహిక భోగములపట్ల తగినంత జాగరూకుడై ,శీలవంతుడై ఉండేవాడు. అది అతడి స్వాభావిక గుణము కాబట్టి వరూధిని ఎంతగా ప్రేరేపించినా చలించలేదు.

అతడి దినచర్య గూడా ఉత్కృష్టమైనది. తెలతెలవారుతున్న సమయంలోనే శిష్యులతోపాటుగా వరుణానదిలో అఘమర్షణ స్నానమాచరించి ,సమీపంలో దొరికిన పూజాద్రవ్యాలు సేకరించి ఇల్లు చేరేవాడు. పట్టణ ప్రజలు అతడి నియమనిష్ఠలకు ముగ్ధులై మెచ్చి చూసేవారు. అతడి శీలాన్ని, జితేంద్రియత్వాన్ని యవ్వనాన్ని,నైష్ఠిక జీవనాన్ని మెచ్చి ఇతడే అర్హుడు - అని ఎవరైనా దానమిస్తే స్వీకరించేవాడు కాదు. కనీసం సాలగ్రామమును కూడా గైకొనడు. సారవంతమైన పంట పొలాలున్నాయి. పాడికీ,పంటకు కొదువలేదు. ఇక సోమిదమ్మ కూడా ప్రవరునికి తగిన ఇల్లాలు.

**వండనలయదు వేవురు వచ్చిరేని**
**నన్నపూర్ణకు ముద్దియౌనతని గృహిణి,**
**యతిథు లేతేర నడికి రేయైన బెట్టు**
**వలయు భోజ్యంబు లింట నవ్వారి గాగ.**

ఒక్కసారిగా అతిథులు వేయి మంది వచ్చినా,అది నడిరేయి అయినా వారికీ కావలసిన భోజనాలు సిద్ధం చేసేందుకు బద్ధకించేదికాదు. ఇంట్లో సమృద్ధిగా అహారపదార్థాలు ఉండేవి. నిజంగా ఆమె అన్నపూర్ణే అనిపించుకునేది.

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.10.111
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:10(5), October: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd October 2023
Publication Date:30th October 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

ఈ విధంగా సుదీర్ఘంగా ప్రవరుడిని ఆవిష్కరించడంలో పెద్దన ఉద్దేశం పాఠకుల హృదయాల్లో నాయకుడిని నిక్షేపించడమే.

ఇంత ఉన్నతమైన సంస్కారవంతుడైన ప్రవరుడికి ఒక బలమైన కోరిక మనసులో ఉండిపోయింది. ఆ కోరికే కథాగమనానికి మేలిమలుపు. తీర్థయాత్రలు చేసిన వారెవరైనా అటువైపు వచ్చారంటే ఎదురెళ్లి వారిని తన ఇంటికి తీసుకువస్తాడు. వారికీ అతిథి మర్యాదలు చేసి యాత్రావిశేషాలన్నీ శ్రద్ధగా వింటాడు. తనుకూడా చూడటానికి వెళ్లాలని అనుకుంటూ నిట్టూర్పులు విడుస్తాడు. ఆ కోరిక మనసులో ప్రవర్ధమానమవుతూనేఉంది.

ఇదిలావుండగా ఒకనాడు కుతప కాలంలో ఒక ఔషధ సిద్ధుడు ప్రవరుడి ఇంటికి వచ్చాడు.

అతడికి పరిచర్యలు ఆచరించి ఆర్యా, మీరు ఎక్కడినుండి వచ్చారు? ఎక్కడికి వెళ్తున్నారు? అని కుతూహలంతో అడిగాడు.అందులకాసిద్ధుడు తాను తీర్థయాత్రలు చేస్తూ సంచరిస్తున్నాని తెలిపాడు. పటీరాచల పశ్చిమాచల హిమాచల పూర్వ దిశాచలంబులన్ కల చోద్యములను కనుగొంటినని ఇట్టి మహాద్భుతాలన్నీ ఈశ్వరానుగ్రహం తో అనతికాలంలోనే చూడగలిగానని వివరించడంతో ప్రవరుడికి మరింత కుతూహలం కలిగింది. అప్పుడే అతడి మనసులో ఒక ఆశ మొలకెత్తింది. ఆ ఈశ్వరానుగ్రహం ఎట్టిదో తెలుసుకోవాలని మనసు తొందరపడింది. ప్రవరుడిలోని ఆసక్తి సిద్ధుడిని ఆకర్షించింది. ఈశ్వరానుగ్రహం తో తాను పొందిన పాదలేపనం గురించి తెలిపాడు. మందు ఇచ్చినా దాని గురించి ఏమీ చెప్పలేదు. అది చెప్పకపోవడం అతడి గడుసుదనం. ఆ తర్వాత సిద్ధుడు ఎటో వెళ్లిపోయాడు. సిద్ధుడి ద్వారా పొందిన ఆ మందు తో ప్రవరుడు హిమాలయాలకు వెళ్ళడం అక్కడ వరూధిని తారసపడడం తరువాతికథ.

మనుచరిత్ర లో స్వారోచిష మనువు పుట్టుక కు అతనిలో శమదమాది లక్షణాలన్నీ అంతర్భూతంగా పుట్టుక తోనే ఉండుటకు కారణం మాయాప్రవరునితో కూడినప్పుడు కనులు మూసుకుని ఉన్న వరూధిని ప్రవరుడిని ఊహించుకొని ఉండడమే. అట్టి గుణశీలములు,రూపలావణ్యములు స్వరోచి లో దాగియుండి స్వారోచిషునిలో వికసించాయి అని నిరూపణకు పెద్దన తీర్చిదిద్దిన ప్రవరుడి వ్యక్తిత్వం అసాధారణం. ప్రథమాశ్వాసం లోని ప్రవరుడిని
స్వారోచిషమనుసంభవమునకు అవసరమైన గుణగణాలను ప్రతిష్టించడం లో పెద్దన కథనాశిల్పం అనన్యం.ఈ విధంగా వరూధిని భ్రమ, ప్రవరుని చిత్తవృత్తులు భావి కథకు సోపానాలు. ఈ అంశాలను ప్రథమాశ్వాసంలోనే స్థాపించడం పెద్దన కథానిర్వహణ చాతుర్యానికి, కథన శిల్పానికి ప్రబల తార్కాణం.

తద్వారా వరూధినీ ప్రవరులు ప్రబంధ నాయికా నాయకులుగా తెలుగు వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారు.

**ఉపయుక్త గ్రంథ సూచి**

1. మనుచరిత్ర వావిళ్ళ వ్యాఖ్యానము : వాకిళ్ళ రామశాస్త్రి అండ్ సన్స్
2. మనుచరిత్ర సవ్యాఖ్యానము:వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి